ఏబీవీపీ ఆవిర్భావదినం..

వికారాబాద్, జూలై 9 : జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాలమూరు నాయకుడు నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 9 జూలై 1949లో ఏర్పడిన నాటి నుంచి విద్యార్థులకు జాతీయ భావాలు నేర్పుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 42 మంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అమరులైన విషయాన్ని గుర్తు చేవారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ హరీశ్ రావు, నగర కార్యదర్శి మహేశ్, జాయింట్ సెక్రెటరీలు ఆది కేశవ్, రాజేందర్ , కార్తీక్, అనిల్, శ్రీధర్, సంజు, శ్రీశైలం, హర్షవర్ధన్, సంతోష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫామ్‌షెడ్‌లో గుట్కా తయారీ..

బంట్వారం (కోట్‌పల్లి), జూలై 9: మండలంలోని ఓగ్లాపూర్ రెవెన్యూ పరిధిలో ఉన్న కోళ్లఫామ్‌షెడ్‌లో కొన్ని నెలలుగా గుట్కా తయారీ కొనసాగుతున్నది. మంగళవారం విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్ఐ స్రవంతి తన సిబ్బంది తో వెళ్లి దాడి చేసింది. పోలీసుల రాకను పసిగట్టిన నిర్వాహకులు పరారు కాగా అక్కడ ఉన్న ముడి సరుకులు, తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఘనంగా వీడ్కోలు..

తాండూరు రూరల్, జూలై 9 : తాండూరు మండలం, పర్వతాపూర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి, ప్రమోషన్‌పై చంద్రవంచ గ్రామానికి బదిలీ పై వెళ్లిన హెచ్ఎం జయపాల్‌రెడ్డిని గ్రామ మాజీ సర్పంచ్ లాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డిలతోపాటు పీఆర్టీయూ నాయకులు కిష్టప్ప, పురుషోత్తంరెడ్డి, ప్రభు, శ్రీనివాస్, చెంగోల్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నర్వనాయక్, నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయుడు, పలువురు గ్రామస్తులు ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు.

దోమ, జూలై 9: మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల బ్రాహ్మణపల్లిలో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న సంతోష టీచర్‌కు విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. అదే విదంగా నూతనంగా పాఠశాలకు బదిలీపై వచ్చిన హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయుడు రఘువీర్‌లను సన్మానించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ రవి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాం, పెద్ద తండా హెచ్ఎం గోపాల్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆయా మహేశ్వరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న మర్పల్లి వాసులు..

మర్పల్లి, జూలై 9 : వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గడ్డం ప్రసాద్‌కుమార్ గెలవాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏడుకొండల స్వామిని మొక్కుకున్న మండల నాయకులు మంగళవారం తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మొరంగపల్లి సురేశ్, రామేశ్వర్, సురేశ్ యాదవ్, రాచన్న, రవీందర్‌రెడ్డి, సురేశ్ కుమార్, ధరమ్ సింగ్, పాండురంగారెడ్డి, అగమయ్య, లాలు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కులకచర్ల, జూలై 9 : మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన పలువురు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు సమక్షంలో అంతారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో గడ్డమీది వెంకట్‌రాములతో కలిసి 50మంది కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు జలీల్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి



పరిగి: తహసీల్దార్ ఆనంద్‌రావుకు మెమోరాండం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పరిగి, జూలై 9 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బీజేపీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా కార్యదర్శి పెంటయ్యగుప్తా డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం పరిగి మండల తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లుగా వెంటనే రూ.2లక్షల వరకు పంటరుణాల మాఫీ చేయాలన్నారు. రైతు బంధు సంవత్సరానికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.12వేలు హామీని అమలు చేయాలని, తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, నాయకులు కాసుల శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్‌యాదవ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని బీజేపీ జిల్లా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనాపురం వెంకటయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాటన్‌పల్లి అంజిలయ్య, మాజీ సర్పంచ్ జానకీరాం అన్నారు. మంగళవారం కులకచర్ల మండలకేంద్రంలో బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం తహసీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్న ఒక్కహామీ కూడా నెరవేర్చలేదన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్న కాంగ్రెస్ రైతులను ఇంకా మోసం చేస్తున్నదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్‌బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, దీని ద్వారా రైతులకు లాభం చేకూరుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జెమిని సూర్యకాంత్, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి బోయిని భీమయ్య, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం, సురేందర్‌గౌడ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు వార్ల ప్రవీణ్, ఓబీసీ మండల అధ్యక్షుడు మహేశ్, కోశాధికారి కాటన్‌పల్లి మహిపాల్, మండల కార్యదర్శి మహిపాల్, బీజేపీ నాయకులు సంతోష్‌గౌడ్, రాంచంద్రయ్య, కృష్ణయ్య, రాజు, బుగ్గయ్య, హన్మంతు, మల్లేశ్, వెంకటేశ్‌గౌడ్, కృష్ణయ్య, , ప్రభాకర్, మల్లేశ్, చంద్రమౌలి పాల్గొన్నారు.



కులకచర్ల: తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పొలం మధ్య బాటకోసం ఇరువర్గాల ఘర్షణ

- పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసిన రైతు

పొలాల మధ్య బాట ఏర్పాటు చేయిస్తున్న పోలీసులు, అధికారులు

ధారూరు, జూలై 9: పొలాల మధ్య బాటకోసం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న ఘటన ధారూరు మండల పరిధిలోని కెరెళ్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో రోడ్డు పక్క ఉన్న 137 సర్వేనంబర్‌లో ఉన్న భూమిలో పశువుల షెడ్డు వేసుకున్నట్టు బాధితుడు వెల్లడించారు. షెడ్డు వేసిన స్థలం గ్రామ కంఠం భూమి అని, పంచాయతీ కార్యదర్శి తెలిపినట్లు తెలిపారు. ఈ విషయంపై ఇరువర్గాల ఘర్షణ జరిగింది దీంతో బాధితుడు పురుగుల మందు తీసుకుని ఆత్మహత్యాయత్నం చేయబోగా పోలీసులు అడ్డుకొని నచ్చచెప్పారు. చివరకు పోలీసులు, అధికారులు పొలాల మధ్య బాటను ఏర్పాటు చేయించారు.

పరిసరాల శుభ్రతకు కృషి చేయాలి

పరిసరాల పరిశుభ్రత పనులను పరిశీలిస్తున్న ఎంపీవో కరీమ్

కులకచర్ల, జూలై 9 : గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని కులకచర్ల ఎంపీవో కరీమ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు పంచాయతీ కార్యదర్శులు కృషిచేయాలని అన్నారు. వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల పాలిట డేంజర్ డాగ్స్

సిటీబ్యూరో, జూలై 9 (నమస్తే తెలంగాణ): రానురానూ వీధి కుక్కలు చిన్నారుల పాలిట మృత్యుమృగాలుగా మారుతున్నాయి. రోడ్లపై ఒంటరిగా వెళ్తున్న వారిపై కూడా మందగా గుమిగూడి దాడి చేస్తున్నాయి. ఫలితంగా రోజుకు సరాసరి 100 వరకు కుక్కకాట్లు జరుగుతున్నట్టుగా జీహెచ్ఎంసీ కాల్ సెంటర్‌కు ఫిర్యాదులు వస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు ఆ తర్వాత పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నగరంలో మృత్యుమృగాలుగా మారిన కుక్కలు

వీధి కుక్కల నియంత్రణకు హై లెవల్ కమిటీ వేసినా ఫలితం శూన్యం

ఏటా రూ.11.5 కోట్లు ఖర్చు చేస్తున్న తప్పని కుక్క కాట్లు

వీధి కుక్కల బెడదపై రోజూ జీహెచ్ఎంసీ 98కి పైగా ఫిర్యాదులు

కనబడితే చాలు.. కరిచిపడేసి

జూన్ 6వ తేదీన మియాపూర్‌లో ఆరేండ్ల సాత్విక్‌ను వీధి కుక్కలు చంపేశాయి.. మొన్నటి మొన్న చిత్రపురి కాలనీలో వాకింగ్ చేస్తున్న గృహిణిపై కుక్కల మంద దాడి చేసి తీవ్ర గాయాలపాలు చేశాయి. అంబర్‌పేటలోని ఎరుకల బస్తీలో వీధి కుక్కలు స్కూల్‌కు వెళ్లే చిన్నారులపై దాడిచేయగా ఓ బాలుడు చనిపోయాడు. పేట్‌బషీర్‌బాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఐదేండ్ల దీపాలి ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేశాయి. ఆ చిన్నారి చికిత్స పొందుతూ చనిపోయింది. ఇలా..వీధి కుక్కలు చిన్నారుల పాలిట మృత్యుమృగాలుగా మారాయి. ఒంటరిగా వెళుతున్న వారిని లక్ష్యంగా చేసుకొని మందకు మంద కలిసి దాడి చేస్తున్నాయి. పగబట్టినట్లే ప్రవరిస్తూ కండలు పీకేస్తూ ప్రాణాలను తీస్తున్నాయి. వీధి కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించాలంటూ జీహెచ్ఎంసీకి రోజు 98 మందికి పైగా ఫిర్యాదులు వస్తున్నాయి. మరోవైపు వీధి కుక్కల నియంత్రణను జీహెచ్ఎంసీ గాలికి వదిలేసింది. తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారు.. ప్రధానంగా వీధికుక్కలకు ఏబీసీ (యాంటీ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్) ఆపరేషన్లేగాక, రేబిస్ నివారణ టీకాలను వేయడంలో జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం వహిస్తున్నది. ఏబీసీ ఆపరేషన్లు పెంచేందుకు మూడు జోన్లలో జంతు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు విషయంలోనూ ఆలసత్వం ప్రదర్శిస్తున్నారు. నగరంలో 5 చోట్ల జంతు సంరక్షణ కేంద్రాలు ఉండగా.. ప్రతి సంవత్సరానికిగానూ రూ.11.5 కోట్లు ఖర్చు చేస్తున్న వీధి కుక్కల బెడద తగ్గడం లేదు. వీధి కుక్కల నియంత్రణకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన హై లెవల్ కమిటీ ప్రభావం అంతంత మాత్రమే అని చెప్పాలి.

స్టెరిలైజ్ చేస్తున్నా..

గడిచిన పదేళ్ల కాలంలో జీహెచ్ఎంసీ పరిధిలో 8 మంది చిన్నారులు వీధి కుక్కల బారిన పడి చనిపోయినట్లు అధికారులు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ నివేదిక ప్రకారం వీధి కుక్కలు, పెంపుడు కుక్కలు, పిల్లులు, కోతులు 3,36,767 మందిని కరిచినట్టు అధికారులు తెలిపారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు వీధి కుక్కల బెడదకు సంబంధించి 3,60,469 ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. అంటే సరాసరి రోజుకు 98 మంది కుక్కల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే గడిచిన పదేళ్ల కాలంలో 721,291 వీధి కుక్కలకు స్టెరిలైజ్ చేసి టీకా వేసినట్లు అధికారులు తెలిపారు. వీధి కుక్కలకు సంతాప నిరోధక శస్త్రచికిత్సలు, వ్యాక్సీన్లు చేశామని చెబుతున్నా పెరుగుతున్న కుక్క కాట్లు అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయి.

తాండూరు బస్ డిపో ముట్టడి

యాలాల, జూలై 9: బస్సులు సమయానికి రాకపోవడంతో మంగళవారం ఎస్ఎఫ్ఐ తాం డూరు డివిజన్ అధ్యక్షుడు దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు డిపోను ముట్టడించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు బస్ డిపోలో బస్‌ల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోనూ బస్సును ఆపాలన్నారు. బస్ కౌంటర్లను పెంచాలన్నారు. విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధి నియంత్రణకు ప్రత్యేక దృష్టి

సిటీబ్యూరో, జూలై 9(నమస్తే తెలంగాణ): పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఆదేశాల మేరకు మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీలో డెంగీ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి శుక్రవారం, శనివారం పాఠశాల విద్యార్థులకు డెంగీ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేపట్టాలని, ఎగ్జిబిషన్‌తో పాటు దోమలతో వచ్చే వ్యాధులు, వాటి నివారణపై బయాలజీ టీచర్లకు అవగాహన కల్పించాలని డాక్టర్ రాంబాబు తెలిపారు. అన్ని జోన్ల కార్యాలయాల్లో వారానికోసారి సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు వచ్చినటువంటి ఇళ్లలో కనీసం 30 నుంచి 50 ఇళ్లలో పైరథ్రమ్ రసాయనంను పిచికారీ చేయాలన్నారు. ఖాళీ స్థలాల్లో చెత్తా చెదారం, ఇతర పరిశుభ్రమైన ప్రదేశాలను తనిఖీ చేసి ఇంటి యాజమానులు అమలు చేయాలన్నారు.

జర్మనీలో ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

సుల్తాన్‌బజార్, జూలై 9 : జర్మనీలో ఉద్యోగాల భర్తీ కోసం బీఎస్సీ, జీఎన్ఎం నర్సుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. మైత్రి ప్రియ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. టామ్‌కామ్, ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ ఆఫ్ జర్మనీ ప్రభుత్వ భాగస్వామ్యంతో జర్మనీ భాషా శిక్షణలో ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ కింద జర్మనీలో నర్సుల ఉద్యోగాల భర్తీ కోసం ఈ నెల 9 నుంచి 17 వరకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండి, తెలంగాణలో గుర్తింపు పొందిన కళాశాల నుంచి నర్సింగ్, ఐసీయూ, జెరియాట్రిక్, ఆర్థోపెడిక్, సైక్రియాట్రిక్, కార్డియాలజీ , నియోనాటల్, సర్జికల్ వార్డులలో 1 నుంచి 3 సంవత్సరాల ప్రొఫెషనల్, క్లినికల్ లలో పని చేసిన అనుభవం ఉండాలని అన్నారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులు బీ1 భాషా శిక్షణను భారతదేశంలో పూర్తి చేసిన అనంతరం జర్మనీలో నర్సిం గ్ అసిస్టెంట్‌గా పని చేసే అవకాశం ఉం టుందని, జర్మనీలో బీ2 గుర్తింపు పరీక్షను క్లియర్ చేసిన అనంతరం రిజిస్టర్డ్ నర్సుగా పదోన్నతి చేయబడుతారని తెలిపారు. జర్మన్ భాషా శిక్షణ ఉ చితమని, ఓవర్ టైం మినహాయించి 2, 300 నుంచి 2,800 యూరోల కనీస వేత నం ఉంటుందన్నా రు. వీసా, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ, వన్ వే ఫ్లైట్ టిక్కెట్లను టామ్‌కామ్ ఉచితంగా అందించబడుతాయని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 9 నుంచి 17 వరకు 99088 30 438/ 8919047600/ 7032 379 066/ 849999 03 04/ 6302292450 నంబర్లలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. లేదా ఈ నెల 17 వరకు బేగం పేట్‌లోని హోటల్ ది ప్లాజాలోని రెండవ అంతస్తులో నేరుగా తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, మరింత సమాచారం కోసం www. tom com. telngana. gov.in లో, టామ్ కామ్ మొబైల్ యాప్‌లో సందర్శించాలి.

సైబర్ నేరాలపై అవగాహన

మర్పల్లి, జూలై 9: సైబర్ నేరాలపై ప్రజలు, యువత, విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎస్సై మల్లేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాకింగ్ వివరాలు, అపరిచితులతో పంచుకోవద్దని, ఫోన్‌లో ఓటీపీ, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, ఓఎల్ఎక్స్ వంటి కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు.. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని చెప్పారు. వారంతపు సంతలో తమ వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.

18 మేకలు అపహరణ

కులకచర్ల, జూలై 9 : మండల పరిధి లోని చెల్లాపూర్ గ్రామంలో 18 మేకలు చోరీకి గురైనట్లు మేకల యజమాని రాములు తెలిపారు. మంగళవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. విష యాన్ని పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతు రాములు తెలిపారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

బొంరాస్‌పేట, జూలై 9 : మండలంలోని ఏర్పుమళ్ల గ్రామంలో బుధ, గురువారాల్లో ఊరడమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. 10వ తేదీ బుధవారం అఖండ దీపారాధన, మండపారాధన, అంకురార్పణ, సాయంత్రం 7 గంటలకు గ్రామంలోని వీధులగుండా అమ్మవారి విగ్రహ ఊరేగింపు ఉంటుంది. 11వ తేదీ గురువారం ఉదయం 5 గంటలకు సుప్ర భాతం తదితర పూజలు 11.38 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుంది. మంగళహారతి అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు అన్నప్రసాదం, సాయం త్రం బోనాల ఉత్సవం ఉంటుందని తెలిపారు.

కులకచర్లలో పీర్ల ప్రతిష్ఠ..

కులకచర్ల, జూలై 9 : కులకచర్ల మండల కేంద్రంలో మొహర్రం సంబురాలు ప్రారంభమయ్యాయి. కులకచర్ల గ్రామం లోని అం గడిబజార్‌లో ఉన్న మసీద్‌లో పీర్లను ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ మొహర్రం పండుగ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాల్లో హిందూ ముస్లింలు పాల్గొననున్నారు.

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నాంపల్లి కోర్టులు, జులై 9 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన కొత్త చట్టాలపై న్యాయవాదులు అవగాహన పెంచుకోవాలని నాంపల్లి కోర్టులో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రాష్ట్ర హైకోర్టు అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా బి. నర్సింహశర్మ స్పష్టం చేశా రు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)పై ఆయన మాట్లాడుతూ.. చాలా కాలం తర్వాత చట్టాలను స వరించడం జరిగిందని, కొత్త చట్టాలను అలవర్చుకునేందుకు సమయం పడుతుందన్నారు. గత చట్టాలకు ప్రస్తుతం తీసుకువచ్చిన నిబంధనలు, విది, విధానాల గురించి నెమ రువే సుకోవాలని అన్నారు. అదేవిధంగా నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రచురింపబడిన కొత్త మెజర్ యాక్టు పుస్తకాలను తెలంగాణ హైకోర్టు జడ్జి ఎన్. తుకారాంజీ న్యాయవాదులకు పంపిణీ చేశారు.

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన న్యాయవాదుల సంక్షేమ నిధి నుంచి ప్రస్తుత ప్రభుత్వం అంది స్తున్న ఆరోగ్యకార్డులను సైతం అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్‌తో పాటు సభ్యుల సమక్షంలో శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందించారు.

PUBLIC CAUTION NOTICE

My client **M/s. Advaith Developpers** Represented by its Partner Boggarapu Thrilokesh, #Kothapet, Hyderabad, hereby Cautioned General Public that my client orally entered for Development with Owners (1) Smt. Gonuru Renuka, W/o. G.Naga Raju, (2) Smt. Battala Kavitha, W/o. B.Ravi Kumar, (3) Smt. Rajya Laxmi Cholleti, W/o. Premraj Cholleti, (4) Sri Kakkerla Jangaiah, S/o. Kakkerla Durgaiah, (5) Sri Rachamalla Sathyanarayana, S/o. Rachamalla Laxmi Narayana, (6) Sri Rachamalla Venkataramana, S/o. Rachamalla Laxmi Narayana with respect to the following Schedule Properties.

SCHEDULE OF PROPERTY-(A)

Open Land in Survey No. 42/ఆ/2, admeasuring 2000 Square Yards, equivalent to 1672.2 Square Meters, situated at Munuganoor Village, R.R. District (T.S.) and bounded by **N:** Survey No. 44/5, **S:** 30' Wide Road and Land of Neerudu Pentaiah, **E:** Survey No. 44/5, **W:** Survey No.44/5.

SCHEDULE OF PROPERTY-(B)

Open Land in Survey No. 42/ఆ/2, admeasuring 2840 Square Yards, equivalent to 2374.52 Square Meters, situated at Munuganoor Village, R.R. District, (T.S.) and bounded by **N:** Land Belongs to Vendees, **S:** 30' Wide Road and Land of Neerudu Hamsamma, **E:** Survey No. 44/5, **W:** Land Belongs to Neerudu Hamsamma.

Now my client reliably learnt that said owners are trying to enter into Agreements with Third Party despite of huge amount received from my client and exchanged legal notices.

The General Public hereby informed that if any Person enters any Agreement / Development Agreements etc., with said Owners inspite of this Public Notice they will be doing at their own risk, costs and consequences.

Sd/- THATTEPALLY SRINIVASULU, THATTEPALLY RADHIKA, THATTEPALLY SHIVASHREE, Advocates

5-2-561, Risala Abdullah, Osmangunj, Hyderabad, **Cell: 9885057712.**